విద్యుత్ భారాలు రద్దు చేయాలి

వామపక్షాల డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీలు భారాలు వేశారనితక్షణమే వాటిని ఉపసంహరించుకోవాలని, వామ పక్షాలు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ వద్ద వామపక్షాల ధర్నా లో కేంద్రం లో బీజేపీ , మోడీ విద్యుత్ సంస్కరణలు బిల్లు రద్దు చేయాలని , సిపిఐ జిల్లా కార్యదర్శి%జశీఎఎఱ% రమణ,సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు బెహరా శంకర్రరావు లు డిమాండ్ చెసారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలు ఫలితంగా రోజు రోజుకి విద్యుత్ ధరలు పెరుగుతూ పేద మధ్యతరగతి , పేద ప్రజానీకానికి ఆర్థిక ఇబ్బందులకు కారణమవుతున్నాయని అన్నారు. ఇప్పటికే ప్రజలు పెరిగిన ధరలతో శతమతమవుతుంటే ఇవి చాలదన్నట్లు మూలుగుతున్న నక్క పైన తాటిపండు పడినట్లు విద్యుత్ చార్జీలను కూడా పెంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నడ్డి విరుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.కావున పెరిగినధరలు తగ్గించాలని, కోరుతూ,విద్యుత్ ప్రైవేటీకరణ ఆపాలని, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలు భారాలు పెంపు ఆపాలని, అలాగే ప్రజా ఉద్యమాలు పై నిర్బంధాలు ఆపాలన్నారు. రానున్న కాలంలో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు పీ.రమణమ్మ , జగన్ మోహన్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేశ్ , నగర కార్యదర్శి బి.రమణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోట అప్పన్న బూర వాసు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి రామ ,కేసిపిస్ జిల్లా కార్యదర్శి అన%శీ%డ్, పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు త్రినాథ్, సిపిఎం రైతు, వ్యవసాయ కార్మిక సంఘం,సీపీఎం ఎం.ఎల్ నాయకులు లు రెడ్డి నారాయణరావు, తది తరులు పాల్గొన్నారు.

7వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం 7వార్డు దిబ్బ వీధిలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు పర్యటించారు. చైర్మెన్ ముందుగా నూతనంగా నిర్మించినటువంటి సిసి రోడ్లు, సిసి డ్రైన్లను పరిశీలించారు. గత ఎన్నో ఏళ్ల నుంచి నిలిచిన రోడ్లను పూర్తిచేసనందుకు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల ఫిర్యాదు మేరకు మిగిలిన సిసి రోడ్లు సిసి డ్రైన్లు, తాగునీరు పైప్ లైన్ మరమ్మతు పనులను అతిత్వరలో పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం లో పర్యటించి ఆ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించుటకు సచివాలయంకి రూ.20 లక్షలు మంజూరుచేసి ఒక నెల రోజుల్లో ఆ పనిచేసి పెట్టిన ఘనత ఎమ్మెల్యే శంబంగికి ప్రజలు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యస్.శ్రీని వాసరావు, వార్డ్ దిబ్బ సునీత గోపాల్ మునిసిపల్ మేనేజర్ శివప్రసాద్,ఇంఛార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ శివ, రవి కుమార్ ఏఈ సురేష్ టిపిఓ వర ప్రసాద్, రెవెన్యు ఆఫీసర్ ప్రసాద్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రామభద్రపురంలో చంద్రబాబుకు మద్దతుగా దీక్షలు

విశాలాంధ్ర-రామభద్రపురం: మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గురువారం జాతీయ రహదారి పక్కన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదురుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి ఆధ్వర్యంలో 22 గ్రామపంచాయతీలు చెందిన తెలుగు తమ్ముళ్లు, నాయకులు, కార్యకర్తలు సర్పంచులు, ఎంపీటీసీలు నల్లకండువ లు వేసుకొని రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బేబీ నాయనా దీక్ష శిబిరం వద్దకు చేరుకొని వీరికి మెడలో నల్ల కండువా వేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ఆధారాలు లేకుండా బాబు అరెస్టు చేయడం ప్రపంచ దేశాలు సైతం ఖండిస్తున్నాయని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అవినీతిపరుడు అయితే అందరూ కూడా ఆయనలాగా అవినీతిపరులు కారని అన్నారు. ఇంతవరకు వైయస్సార్ ప్రభుత్వానికి కొద్దో గొప్ప అభిమానులు ఉండేవారని ఆ అభిమానులు కూడా ఈ అక్రమ అరెస్టుతో వైకాపా పార్టీపై అభిమానం పోయిందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని అన్నారు. ఈ దీక్ష శిబిరానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరణం విజయభాస్కర్, తారాపురం ఎంపీటీసీ బెవర సునీత, రామ బ ద్ర పురం ఎంపీటీసీ వసంతం తిరుపతి, పలువురు సర్పంచులు 500 మంది తెలుగు తమ్ముళ్లు మద్దతుగా పాల్గొని సంఘీభావం తెలిపారు.

మత్తు పదార్థాలు ఆరోగ్యానికి ప్రమాదకరం

జిల్లా మానసిక వైద్యురాలు మౌనిక తేజస్విని

విశాలాంధ్ర-పూసపాటిరేగ: గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం తరుపున మత్తుపదార్థాలకు బానిసలు అయిన వారి ఆరోగ్య సమస్యలు వారి ఆలోచన విధానము వంటి మానసిక సమస్యలపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా మానసిక వైద్యురాలు డాక్టర్ మౌనిక తేజస్విని మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత మధ్య వయసులో ఎక్కువగా మత్తు పదార్థాలకు బానిసలైపోతున్నారని దాని ఫలితంగా వాళ్ల మానసిక ఆరోగ్య పరిస్థితి లో మార్పులు రావడంతో చిన్న చిన్న విషయాలకి చిరాకు పడటం సరిగ్గా నిద్ర లేకపోవడం గజిబిజిగా నిత్యం జీవితాన్ని గడపడం ఒత్తిడికి లోనవ్వడం తదుగుణంగా ఆత్మహత్యలకు ప్రేరేపింపబడడం, పాల్పడడం వంటివి ఇకపై ఎవరైనా మత్తుపదార్థాల అలవాటు నుండి తప్పించుకోవాలన్న వెంటనే జాతీయ టెలిమానాస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 నెంబర్ కి కాల్ చేసి కౌన్సిలింగ్ మరియు సహాయం పొందగలరని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చైతన్య మానసిక ఆరోగ్య సిబ్బంది సైకాలజిస్ట్ సిహెచ్ రాజు సోషల్ వర్కర్ ఎం సంతోష్ కుమార్ స్టాఫ్ నర్స్ పిమంగమ్మ పాల్గొన్నారు.

మత్తు కు బానిస కావొద్దు...

విశాలాంధ్ర -నెల్లిమర్ల: మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్తు నాశనమవుతోందని ఎస్ఐ పి నారాయణ రావు చెప్పారు. నెల్లిమర్ల సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి తదితర విషయాలు అడిగితే నిరాకరించాలని కోరారు. అలాగే ఈవ్ టీచింగ్, ర్యాగింగ్ కి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ, మహిళ పోలీసు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థులు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర- గంట్యాడ: గజపతి నగరం బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్లో బుధవారం జరిగిన అండర్ 14 అండర్ 17 నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలలో గంట్యాడ కేజీబీవీ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు గంట్యాడ మండలం తరుపున పాల్గొనిఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి వాలీ బాల్ పోటీలకు ఎంపిక కాబడ్డారు. వీరిని పాఠశాల ప్రిన్సిపల్ అల్లుజ్యోతి పి ఈ టి భవాని పాఠశాల సిబ్బంది జిల్లా స్థాయిలో విద్యార్థులు ఎంపికైనందుకు హర్షమ్ వ్యక్తం చేశారు.

చంద్రబాబు అరెస్టుపై కొనసాగుతున్న నిరసనలు

మెంటాడ: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ మండలంలో నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం మండలం లో జక్కువ గ్రామంలో . చంద్రబాబు అక్రమ అరెస్టుపై మండలంలో ఏ విధమైన నిరసనలు ధర్నాలు నిర్వహించాలో చర్చించడం జరిగింది. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మాజీ యం.యల్.ఏ ఆర్.పి.భంజ్ దేవ్ మాట్లాడుతూ రాష్ట్ర లో రాక్షస పాలన సాగుతోందని చట్టాలను కూలదూలే విదంగా పరిపాలన సాగుతుంది అని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజాస్వామ్య వాదులంతా ముక్తకంఠంతో ఖండించవలసిన అవసరం ఉందని చంద్రబాబు అరెస్టు చూసి వైసిపి నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని రాజకీయ కక్షపూరిత చర్యలు పూనుకున్న ఏ నాయకుడు వృద్ధి చెందినట్లు చరిత్రలో లేరని వైసిపి పతనానికి ఇదే ప్రారంభమనీ ఆయన ఒకింత ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకటరావు అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గెద్ద అన్నవరం సాలూరు నియోజకవర్గం టిడిపి యువజన సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ రెడ్డి ఎర్రి నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి సిరిపురపు గురునాయుడు, బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి రాజగోపాల్, సీనియర్ నాయకులు, కొరిపిల్లి చిన్నం నాయుడు తాడ్డి తిరుపతి గెద్ద కాశీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బాబు తో నేను కార్యక్రమం

గజపతినగరం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో బాబు తోనే నేను కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు మిత్తి రెడ్డి ఈశ్వరరావు లంక చిన్నం నాయుడు లంక సత్యనారాయణ పిన్నింటి లక్ష్మీనాయుడు కర్రీ సత్యనారాయణ అరుణ తదితరులు పాల్గొన్నారు.

జామి స్టేషన్ ను తనిఖీ చేసిన డీఎస్పీ

విశాలాంధ్ర-జామి: స్థానిక పోలీస్‌స్టేషన్ ను సాధారణ తనిఖీలలో భాగంగా విజయనగరం డిఎస్పి ఆర్. గోవిందరావు బుధవారం తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్లో రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల వివరాలను తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న క్రైమ్ రేట్ ను ఆయన సమీక్షించారు. వాహన తనిఖీలు ట్రాఫిక్ తదితర సంస్థలపై దృష్టి సారించాలని ఎస్సై వీరబాబుకు డిఎస్పి సూచించారు అలాగే స్టేషన్ ఆవరణను ఆయన పరిశీలించారు. ఈ తనిఖీ లో డిఎస్పి తో పాటు ఎస్. కోట సీఐ బాల సూర్యారావు, జామి ఎస్ఐ వీరబాబు ఉన్నారు.

జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో కుమరాం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- జామి: జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన ఉన్నత పాఠశాలల విద్యార్థులతో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో జామి మండలంలోని కుమరాం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాల గైడ్ టీచర్ గుండాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు ఎం. ఉష్శశ్రీ, బి. సాహితి, ఏ. చైత్రాలి లు జిల్లా స్థాయి పోటీలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలలో కుమరాం హై స్కూల్ విద్యార్థులకు తృతీయ స్థానం లభించింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను, గైడ్ టీచర్ గుండాల శ్రీనివాసరావును జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ టి.రాజేష్, జిల్లా వైద్య శాఖ అధికారులు అభినం దించడమే కాక రూ.3వేల నగదు ధృవపత్రాలు అందజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

రాతి క్వారీకి అనుమతులు ఇవ్వాలి

ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్తులు వెల్లడి

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వావిలపాడు రెవిన్యూలో సర్వే నంబర్ 58లో రాతి క్వారీ నిర్వహించుకొనుటకు అనుమతులు ఇవ్వాలని ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్తులు బహిరంగ ప్రకటన అలాగే వ్రాతపూర్వకంగా వారి అభిప్రాయాలను వెల్లడించారు. బుధవారం మండలంలోని వావిలపాడు సచివాలయ ఆవరణలో జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.వై సూర్యనారాయణ, పర్యవేక్షణలో కాలుష్య నియంత్రణ మండలి ఈ.ఈ సరిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ అలాగే బహిరంగ సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన మెస్సర్స్ గోగాడ జగన్నాథం నాయుడు వావిలపాడు రెవెన్యూ సర్వేనెంబర్ 58 లో 3.50 హెక్టార్లలో 83.011 క్యూబిక్ మీటర్ల సాలినా రోడ్ మెటల్, బిల్డింగ్ స్టోన్స్ దరఖాస్తు చేయగా బుధవారం గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టగా సర్వే నెంబరు 58లో రాతి క్వారీ నిర్వహించడం వలన ఎటువంటి ఇబ్బందులు లేవని అలాగే గ్రామస్తులకు ఉపాధి కల్పించాలని క్వారీ నిర్వహకుడు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహించి గ్రామంలో దుమ్ము ధూళి పడకుండా చూడాలని ప్రజాబి ప్రాయ సేకరణలో వారి అభిప్రాయాలను వెల్లడించారు. అలాగే క్వారీ నిర్వాహకుడు గోగాడ జగన్నాథం నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు క్వారీ నిర్వహిస్తానని అలాగే పర్యావరణ పరిరక్షణకు తగు జాగ్రత్తలు వహించి గ్రామస్తుల కోరిక మేరకు ఉపాధి కల్పిస్తానని తన అభిప్రాయం వెల్లబుచ్చారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ పి.ప్రసన్నకుమార్, విఆర్ఓ డి.ప్రసాద్, గ్రామ సర్పంచ్ బీల రాజేశ్వరి, గ్రామ పెద్దలు గండి చిన వెంకటరామయ్య, బీల సతీష్,బాదిరెడ్డి శంకరరావు, గ్రామస్తులు పి. కృష్ణ కె. శ్రీనివాసరావు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ

రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ నాగలక్ష్మి సమావేశం

విశాలాంధ్ర-విజయనగరం: ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడే అధికారులు, సిబ్బంది పని చేస్తున్నారని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి స్పష్టం చేశారు. ఓట్ల తొలగింపునకు సంబంధించి సహేతుకమైన కారణాన్ని చూపుతున్నామని, ఆ తర్వాతే ప్రక్రియను సాగిస్తున్నామని పేర్కొన్నారు. ఇంటింటి సర్వే సజావుగానే జరిగిందని గుర్తించిన సమస్యలకు శాశ్వతమైన పరిష్కారం చూపామని వివరించారు. ఓటర్ల జాబితా సవరణ, ఇతర అంశాలపై సమీక్షించే నిమిత్తం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సమీక్ష సమావేశం జరిగింది. గత బుధవారం నుండి ఈ బుధవారం వరకు జరిగిన సవరణ ప్రక్రియ పై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. అక్టోబర్ 20 నుండి ఈ.వి.ఎం ల ఫస్ట్ లెవెల్ చెక్ జరుగుతుందని, ఈ కార్యక్రమం సుమారు 20 రోజులు జరుగుతాయని, రాజకీయ పార్టీల నుండి వారి ప్రతినిధులను కూడా ఈ కార్యక్రమానికి పంపాలని కలెక్టర్ కోరారు. ఈ.వి.ఎం లు ఎలా పని చేస్తాయి, వోటు వేసే యంత్రాలన్నిటిని తనిఖీ చేసి నివేదిక ఎన్నికల కమిషన్ కు పంపడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కమిషన్ సూచనల మేరకు నగర ప్రాంతాల్లో ఒకే చోట ఎక్కువ మంది ఓటర్లు ఉన్న చోట, గేటెడ్ కమ్యూనిటీ లలో వెయ్యి మంది ఓటర్లు ఉన్న చోట అవసరమైతే వారికోసం ఒక పోలింగ్ స్టేషన్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అటువంటి ప్రాంతాలు ఉంటె అర్బన్ లో గుర్తించాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశం లో వైకాపా నుంచి పోతన్న, టి డి పి నుండి ఐ.వి.పి రాజు, కాంగ్రెస్ నుంచి సతీష్, ఆప్ నుంచి దయానంద్, బీఎస్పీ నుంచి సోములు హాజరయ్యారు. ప్రత్యేక ఉప కలెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేశ్వర రావు, దొర, పద్మలత, నూకరాజు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ దేవ్ ప్రసాద్, ఎన్నికల డీటీలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీతంలో డ్రోన్ టెక్నాలజీ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాంలో భాగంగా డ్రోన్ టెక్నాలజీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా విశాఖపట్నం కి చెందిన ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీ సీఈవో ఎస్. కె.వెంకట సతీష్ విచ్చేశారు. ఆయన ఎ డీప్ డ్రైవ్ ఇన్ టు డ్రోన్ టెక్నాలజీ అనే అంశంపై ప్రసంగించారు. వివిధ రంగాల్లో డ్రోన్ల ప్రాముఖ్యతను వివరించారు. డ్రోన్ టెక్నాలజీ రైల్వే లైన్ల అధ్యయనంలో, ప్రముఖ దేవాలయాల 3డి చిత్రాలు,2డి మ్యాపులు తయారు చేయుటకు, 3డి మోడలింగ్ లో లిడార్ సెన్సార్లు ఉపయోగించి అతి చిన్న వస్తువులు గుర్తించడానికి, దూర ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ లైన్లలో లోపాలను గుర్తించుటకు ఉపయోగిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ దామోదర్ నాయుడు, మొదటి సంవత్సరం విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీలత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా అర్ధనగ్న ప్రదర్శన

విశాలాంధ్ర-సాలూరు రూరల్: తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ని స్కిల్ డెవలెప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్ట్‌చేశారని తెదేపా శ్రేణులు సాలూరు పట్టణంలో రోజుకో రీతిలో నిరసనలు చేపడుతన్నారు. అందులో భాగంగా బుధవారం పట్టణంలో జాతీయ రహదారిపై అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి తమ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ గుమ్మిడిసంధ్యారాణి, మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్‌దేవ్ లు మాట్లాడుతూ సుధీర్ఘ కాలం పాటు ప్రజాసేవ లో ఉన్న చంద్రబాబు ను అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో సాలూరు మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల.పరమేశ్వరరావు,పట్టణ పార్టీ అధ్యక్షుడు నిమ్మాది.తిరుపతి రావు(చిట్టి),కౌన్సిలర్ తార్లాడ.లక్ష్మోజీ, టీడీపీ నాయకులు మత్స శ్యాం, పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కి మన్యం హెల్త్ ఎంప్లాయిస్ ధన్యవాదాలు

విశాలాంధ్ర-కురుపాం: కాంట్రాక్ట్ ఉద్యోగుల కొన్ని దశాబ్దాల కలను నెరవేర్చిన ,ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పార్వతీపురం జిల్లా కమిటి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం అసెంబ్లీలో కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ తీర్మానం ఆమోదించిన వేళ ఎన్నో ఏళ్ల నుండి పడుతున్న కష్టానికి ప్రతి ఫలము వచ్చిందని కాంట్రాక్ట్ ఉద్యోగులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు పాడి. గోవిందరావు అన్నారు, ఎప్పటి నుండో రెగ్యులర్ చేస్తారు అని ఎన్నో కష్టాలను ఓర్చుకుంటూ పని చేశామని,తమతో చేసిన ఎంతో మంది మిత్రులను కోల్పోయామని ఈ రెగ్యులర్ ఫలాలు అందాకుండనే చాలా మంది ఆత్మ శాంతించారు అని ఆవేదన వ్యక్తంచేశారు, ఇప్పటికి కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ జరుగుతున్నందున ప్రతి ఒక్క కాంట్రాక్ట్ ఉద్యోగి మీ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని అన్నారు. అలాగే ఇంకా మిగిలిన కాంట్రాక్ట్ ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేసి ఉంటే బాగుండేదని మిగిలి ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులు కూడా చాలా తక్కువ మందే ఉన్నారు కాబట్టి వీళ్ళని త్వరలో రెగ్యు లర్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

ప్రజాఉద్యమాలపై నిర్బంధాన్ని ఆపాలి

వామపక్ష పార్టీల డిమాండ్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం: రాష్ట్ర ప్రభుత్వాం పెంచిన విద్యుత్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టరాదని, ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వం, పోలీసు నిర్బంధం తప్పుడు కేసులు వామపక్షాల పార్టీల రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం పార్వతీపురం జిల్లా కలక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం డిఆర్ఓ వెంకటరావుకు వినతిపత్రాన్ని అందించారు.మొదటగా వామపక్ష పార్టీలు సిపిఎం సిపిఐ సిపిఐ ఎంఎల్, లిబరేషన్ పార్టీల నాయకులు సిపిఎం ఆఫీసు సుందరయ్య భవనం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లిన సందర్భంలో పోలీసులు అడ్డుకోవడంతో కొంత సేపు ఉద్రిక్తత ఏర్పడింది. ఈ కార్యక్రమంలో పి శ్రీను నాయుడు భాస్కర రావు సీపీఐ ఎంఎల్ జిల్లా నాయకులు, కూరంగి మన్మధరావు సిపిఐ జిల్లా కార్యదర్శి, టీ జీవరత్నం సిపిఐ సహాయ కార్యదర్శి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గొర్లి వెంకటరమణ, జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, ఎస్ ఉమా బంకు సూరిబాబు, ఇందిరా సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు పి.సంఘం వామపక్ష పార్టీల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడారు రాష్ట్రంలో,మన జిల్లాలో ప్రజల విద్యుత్ కోతలతో అల్లాడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్కరణ బిల్లులు అమలు చేయడంతో విద్యుత్ బిల్లులు చూడగానే షాక్ కొడుతుంది. బిల్లు అమలులో భాగంగా ప్రజల కళ్ళు కప్పి దొడ్డిదారిన సర్దుబాటు చార్జీలు భారం స్మార్ట్ మీటర్ల పెట్టి సామాన్యులను దోచి కార్పొరేట్ల జేబులు నింపుతున్నారని అన్నారు. దొడ్డి దారిన పెంచే విద్యుత్ చార్జీలు పెంపును, విద్యుత్ సంస్కరణ బిల్లును రద్దు చేయాలని, ప్రజా సమస్యలపై శాంతియుతంగా ధర్నాలు, ర్యాలీలు దీక్షలు చేపడుతున్న ప్రజా ఉద్యమాలు చేస్తున్న ప్రజా సంఘాలు, పార్టీల ఉద్యమాలపై రాజ్యాంగ వ్యతిరేకంగా ప్రభుత్వ ఆదేశాలతో, పోలీసులు తీవ్ర నిర్బంధం విధిస్తున్నారని తెలిపారు. ఈ నిబంధాన్ని ఆపాలని, సర్దుబాటు చార్జీల రద్దు చేయాలని, ట్రూ ఆఫ్ చార్జీల వసూళ్లు నిలిపివేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టరాదు ప్రజలపై భారాలు వేయరాదని, చార్జీలు పెంచే విద్యుత్ సంస్కరణ బిల్లులు రద్దు చేయాలని, విద్యుత్ కోతలు నిలుపు చేయాలని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ వృత్తిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు రాయితీ లతో అందించాలని, 200 యూనిట్ల లోపు వినియోగించే పేదలందరికీ ఉచిత విద్యుత్ అందించాలని, రాజ్యాంగంలో హక్కుగా, ప్రజాస్వామ్య బద్ధంగా చేపడుతున్న ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వం, పోలీసులు నిర్బంధం ఆపాలని, అంగన్వాడీలు, వామపక్ష నాయకులు, ప్రజా ఉద్యమకారులపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని వామపక్ష పార్టీల పార్వతీపురం మన్యం జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. లేకుంటే భవిష్యతులో పెద్ద ఎత్తున్న ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఏనుగుల సంచారంపై అప్రమత్తం : జిల్లా అటవీ అధికారి జిఎపి ప్రసూన

విశాలాంధ్ర-బెలగాం : ఏనుగుల సంచారంపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా అటవీ అధికారి జిఎపి ప్రసూన తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏనుగు "హరి" కొమరాడ మండలం నడిమివలస కొండపై ఉందని, రాత్రి సమయంలో కొండ దిగువకు వస్తుందని, తెల్లవారు జామున కొండ మీదకు వెళుతుందని తెలిపారు. రేగులపాడు, పెద్దకేర్జిల, చినకేర్జిల, బుజిగవలస, నడిమివలస మెట్ట, కోటిపాం, జంఝావతి, కుమ్మరిగుంట, ఆర్తామ్ గ్రామ ప్రజలు సాయంత్రం, తెల్లవారు జామున పొలాల్లోకి వెళ్ళునప్పుడు, ప్రయాణాలు సాగించినపుడు అప్రమత్తంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ముందస్తు సమాచారాన్ని అటవీ అధికారుల నుండి తీసుకోవాలని ఆమె సూచించారు. ఏడు ఏనుగులు పెద మేరంగి కూడలి వద్ద రామినాయుడు వలస గ్రామం దగ్గరలో ఉన్నాయని, ఏనుగులను అటవీ శాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని చెప్పారు. కన్నపుదొరవలస, పెద్దవలస, సుభద్రమ్మవలస, సీమనాయుడు వలస, భట్లభద్ర, నిమ్మలపాడు, వెంకట్రాజపురం, ఎరుకుల పేట, గౌరిం పేట ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆస్తులకు సంబంధించి నష్ట పరిహారం అంచనా వివరాలు సంబంధిత తహశీల్దార్ నుండి అందిన వెంటనే చెల్లింపులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంబంధిత రేంజ్ అధికారుల నుండి నష్టపరిహారం పొందవచ్చని చెప్పారు. హరి ఏనుగు సమాచారాన్ని - ఉలిపిరి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె. సత్యనారాయణ ం91 93984 68628, మిగిలిన ఏనుగుల సమాచారాన్ని బోరి బీట్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం. కిరణ్ ం91 94405 95181 ఫోన్ చేసి పొందవచ్చని కోరారు.

లోయలో పడ్డ స్కూటీ ఘటనాస్థలంలోనే ముగ్గురు మృతి

విశాలాంధ్ర -మక్కువ : ఒడిస్సా, ఆంధ్రా సరిహద్దులో నారాయణ పట్నం బ్లాక్ పరిధిలో మక్కువ మండలం అనసభద్ర గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు స్కూటీ పై వస్తుండంగా.. ఘాట్ రోడ్డులో అదుపుతప్పి స్కూటీ లోయలో పడింది. ఈ ఘటనలో లోయలోపడ్డ ముగ్గురూ అక్కడికక్కడే మృతిచెందారు. ఒడిశా పోలీసులు కేసు నమోదు చేశారు. వారిలో ఒక వాలంటీర్ ఉన్నారు. వీరుజన్ని బాలరాజు, మర్రి జయ రాజు, మర్రి శివలు ఈ ముగ్గు రు దబ్బ గెడ్డ పంచాయతీ అనసభద్ర గ్రామానికి చెందినవారుగా గుర్తించారు

7 కొత్త పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు



విశాలాంధ్ర -పార్వతీపురం/బెలగాం : జిల్లాలో కొత్తగా ఏడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు పునశ్చరణ, ఇతర ఎన్నికల సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,024 పోలింగ్ కేంద్రాలు ఉండగా, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమర్పించిన దరఖాస్తులు, ఎన్నికల అధికారుల ప్రతిపాదనలు మేరకు కొత్తగా ఏడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించామన్నారు. 26 పోలింగ్ కేంద్రాల లొకేషన్ మార్పుకు, 32 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పుకు కూడా ప్రతిపాదనలు సమర్పించామని తెలిపారు. జిల్లాలో ఏప్రిల్ 15 నుండి సెప్టెంబరు 26 వరకు 18,088 ఓట్లు చేర్చడం జరిగిందని, 20,236 ఓట్లు తొలగించడం జరిగిందని, 63,965 ఓటర్ల వివరాల్లో మార్పులు చేర్పులు చేయడం జరిగిందని వివరించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, హెచ్ సెక్షన్ సూపరెండెంట్ డి .రవికుమార్, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి పారిశర్ల అప్పారావు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జాగాన భాస్కరరావు, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి తామరకండి వెంకటరమణ, సిపిఎం పార్టీ ప్రతినిధి రెడ్డి వేణు, వైఎస్ఆర్ పార్టీ ప్రతినిధి సిహెచ్ సంతోష్ కుమార్, లోక్ సత్తా పార్టీ ప్రతినిధి కొత్తకోట పాపారావు, జనసేన పార్టీ ప్రతినిధి పైల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జెకెసి వినతుల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా తీసుకోండి : కలెక్టర్ నిశాంత్ కుమార్



విశాలాంధ్ర-పార్వతీపురం/గరుగుబిల్లి: ప్రజల నుండి వచ్చిన జగనన్నకు చెబుదాం వినతులను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. గరుగుబిల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి ప్రత్యేక జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని బుధవారం జిల్లా అధికారులతో కలసి నిర్వహించారు. మండల పరిధిలోని పలువురు అర్జిదారుల నుండి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, ఆర్డీవో కె. హేమలత వినతులను స్వీకరించారు. జగనన్న కు చెబుదాం కార్యక్రమానికి 78 వినతులు అందాయి. భూ సమస్యలు పరిష్కరించాలని, సామాజిక పింఛన్లు పునరుద్ధరించాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని పలువురు అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చిన వినతులను క్షేత్ర స్థాయిలో చిత్తశుద్దితో సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులు అందించేందుకు జిల్లా కేంద్రానికి అర్జిదారులు రావల్సిన పరిస్థితి తలెత్తకుండా మండల స్థాయిలో పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గరుగుబిల్లి మండలం మండల ప్రజా పరిషత్తు కార్యాలయం శిథిలావస్థలో ఉన్నందున నూతన భవనాన్ని మంజూరు చేయాలని, సీతాపురం ఆర్ అండ్ బి రోడ్డు నుంచి ఉద్యానవన విశ్వ విద్యాలయం వరకు బిటి రోడ్డుకు మరమ్మతులు నిర్వహించాలని, నూతన రహదారులు మంజూరు చేయాలని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు కోరారు. గరుగుబిల్లి గ్రామంలోని దంపింగ్ యార్డ్ నిర్వహణ నిలిపివేసినందున మరలా పునః ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలని తుమ్మగుంట శంకరరావు అర్జీ అందజేశారు. సన్యాసిరాజుపేట గ్రామం వద్ద జంఝావతి కాలువ మీద కల్వర్టు నిర్మాణం చేపట్టి పంట పొలాలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన అప్పలస్వామి నాయుడు వినతి పత్రం సమర్పించారు. సుంకి గ్రామ నిర్వాసితులకు పునరావాసం క్రింద టిఆర్ఎస్ వలసలో కేటాయించిన కాలనీని సుంకి గ్రామంలోనే మంజూరు చేయాలని సుంకీ గ్రామానికి చెందిన వాకాడ కురిమినాయుడు దరఖాస్తు అందించారు. ఎక్కింవలస గరుగుబిల్లి భూములు మీదుగా ప్రధాన రహదారి నుండి మల్లేడు చెరువు వరకు కాలువ పనులు చేపట్టి అర్థాంతంగా నిలిపేసినందున తోటపల్లి ప్రాజెక్ట్ కాలువ, జంఝావతి కాలువ నీరు అందక రైతులను నష్టపోతున్నందున పొలాలకు సాగునీరు ఇప్పించే దిశగా చర్యలు చేపట్టాలని పిచ్చివలస గ్రామ సర్పంచ్ బి. నారాయణమ్మ వినతి సమర్పించారు. సర్పంచ్ పదవి గత పది సంవత్సరాలుగా షెడ్యూల్ కులానికి రిజర్వేషన్ ప్రాతికగా కేటాయించినందున దీనిని బిసి కులాల రిజర్వేషన్ గా మార్పుచేయాలని పెద్దూరు గ్రామానికి చెందిన తెర్లి ఎల్లంనాయుడు కోరారు. కిడ్నీ బాధితురాలైన తనకు ప్రభుత్వం మంజూరుచేస్తున్న పింఛన్ ను ఇప్పించాలని మండలంలోని రావుపల్లి గ్రామానికి చెందిన బి. వెంకయ్య అర్జీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి.జగన్నాథరావు, డిఆర్‌డిఎ పీఓ పి. కిరణ్ కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ రామచంద్రరావు, జిల్లా ఆర్ డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, తదితర్లు పాల్గొన్నారు.

తప్పు చేయని చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి వేధింపులా ?

టీడీపీ సీనియర్ నేత లగుడు రవికుమార్

విశాలాంధ్ర-శృంగవరపుకోట : తప్పు చేయని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి సైకో ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం వేధిస్తోందని టీడీపీ సీనియర్ నేత, జామి మండల అధ్యక్షుడు లగుడు రవికుమార్ అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఎస్.కోటలోని ఆకుల డిపో వద్ద బుధవారం 14వ రోజు రిలే నిరాహారదీక్షలో తప్పెట గుళ్ళు కళాకారులు, జామి మండల టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం టీడీపీ నాయకులు కార్యకర్తలు సీఎం డౌన్ డౌన్, జగన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం యువనేత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ఆదేశాలు మేరకు 14వ రోజు రిలే నిరాహారదీక్షలో లగుడు రవి కుమార్, రాయవరపు చంద్రశేఖర్, ఎం.మంగరాజు, రెడ్డి పైడిబాబు, బందారు పెదబాబు, ఇప్పాక త్రివేణి, వర్మ రాజు, (జామి మండల జనసేన అధ్యక్షుడు), గేదల సతీష్, జురెడ్డి వెంకటరావు, లగుడు అప్పలనాయుడు, గుంటూరు శివ సంతోష్, శృంగవరపుకోట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గంలో ఉన్న రాష్ట్ర స్థాయి, టీడీపీ విశాఖ పార్లమెంటరీ, నియోజకవర్గ పరిధిలో ఉన్న టీడీపి నాయకులు, ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ హెదాల్లో గల మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన కేసులు నుండి బయట పడతారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అంతిమ విజయం టీడీపీదేనని స్పష్టం చేశారు.

చురుగ్గా ఇంటింటికి కొళాయిలు....

పర్యవేక్షిస్తున్న గ్రామసర్పంచ్ యశోద

హర్షం వ్యక్తం చేస్తున్న బానాది గ్రామస్తులు

విశాలాంధ్ర-వేపాడ: మండలం లోని బానాది గ్రామంలో ఇంటింటి కొళాయిల పనులు చురుగ్గా జరుగుతున్నాయి. గ్రామ సర్పంచ్ కర్రి యశోద పర్యవేక్షణలో గత మూడు రోజులుగా ఇంటింటికి కొళాయిలు వేస్తున్నారు. గ్రామానికి ప్రస్తుతం జల జీవన్ మిషన్ లో రూ.18లక్షల 92వేలు ప్రభుత్వం మంజూరు చేయగా టెండర్ ప్రక్రియ పూర్తి కావడంతో సంబంధిత కాంట్రాక్టర్ ఇప్పటికే పైపు లైన్ పనులు పూర్తి చేయగా తాజాగా ఇంటింటికి కొళాయిలను బిగిస్తున్నారు. గ్రామీణ నీటిసరఫరా విభాగం ఏఈ దేవి మాట్లాడుతూ బానాది గ్రామానికి మొదటి విడతగా రూ. 18.92 లక్షలు మంజూరు కాగా ఆ నిధులతో ప్రస్తుతం పనులు జరుగుతున్నాయన్నారు. రెండో విడతలో గ్రామానికి ఇంటింటి కొళాయిల కోసం రూ. 50లక్షలు మంజూరు కాగా త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి మిగిలిన ఇళ్లకు కూడా ఇంటింటి కొళాయిల పనులు ప్రారంభిస్తామని ఏఈ దేవి తెలిపారు. కాగా సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఇంటింటి కొళాయిలు వేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పేద పిల్లలంటే అంత అలుసా...?

ఫుట్‌బోర్డ్‌పై ప్రమాదపుటంచున ప్రయాణాలు

నిర్లక్ష్యానికి మరో నిదర్శనం ఆర్టీసీ విధానం

విశాలాంధ్ర-పూసపాటిరేగ: ఉదయాన్నే చక్కగా తయారు అయ్యి తల్లిదండ్రులకి బాయ్ చెప్పుకొని స్కూల్ కి కాలేజీలకి బయలుదేరుతున్న మధ్యతరగతి పేద విద్యార్థులు ప్రయాణ కష్టాలు చూస్తుంటే భయ మేస్తుంది. సర్కాసుల్లో సైతం చూడనీ విన్యాసాలు విద్యార్థులు చేయాల్సి వస్తుంది విద్యార్థులకు బస్సు పాసులు ఇచ్చి సంఖ్యకు తగ్గట్టుగా బస్సులు నడిపించడంలో ఆర్టీసీ విఫలం అవుతుంది పూసపాటి రేఖ మండలం చింతపల్లి నుంచి రోజు విజయనగరం కాలేజీలకు ,స్కూలుకు వెళ్లే విద్యార్థులు బస్సులు సరిపోక ఫుట్ బోర్డుపై వేలపడుతూ బస్సు వెనుక అతి కష్టంగా నిలబడుతూ ప్రయాణం చేస్తున్నారు ఇప్పుడున్న రోడ్లలో ఏ గతకలో టైరు పడినా జరగకూడని ప్రమాదం జరిగిపోతుంది ఇప్పటికైనా ఆర్టీసీ సరిపడినన్ని బస్సులను తిప్పి విద్యార్థులను ప్రమాదాల నుంచి కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

అర్ధాంతరంగా అశువులు బాసిన ఉద్యమ కెరటం కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్

విశాలాంధ్ర-బెలగాం : నిరంతరం ఉద్యోగుల సేవకే జీవితాన్ని అంకితం చేసి ఉద్యమంలోనే అర్ధాంతరంగా అశువులు బాసిన ఉద్యమ కెరటం కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ కి ఏపిఆర్ఎస్ఎ పార్వతీపురం మన్యం జిల్లా పక్షాన ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు, ఏపిఆర్ఎస్ఎ జిల్లా, డివిజన్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జి. శ్రీరామమూర్తి, ఆర్. ఉమామహేశ్వరరావు, ఎస్.వి రమణ, డి. శేఖర్, కె. చంద్రమౌళి, కలెక్టరు కార్యాలయపు సిబ్బంది, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

భర్తవానిపాలెంలో బోరుబావికి మరమ్మతులు

అందుబాటులోకి తాగు నీరు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని నీలకంఠరాజ పురం శివారు భర్తవానిపాలెం గ్రామంలో కొద్దికా లంగా బోరు బావి మరమ్మతులకు గురి కాగా పంచాయతీ ఉప సర్పంచ్ కండిపల్లి పెదనాయుడు చొరవతో బుధవారం బోరు మెకానిక్ వచ్చి మరమ్మ తులు చేసారు. ఇప్పటి వరకు మూలన పడివున్న బోరుబావికి మరమ్మత్తులు చేపట్టి కొత్తపైపులు కూడా వేయడంతో తాగునీరు అందుబాటులోకి రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు.

29న నెల్లిమర్ల నగరపంచాయతీ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల నగరపంచాయతీ సాధారణ కౌన్సిల్ సమావేశం ఈనెల 29న నిర్వహించనున్నట్లు చైర్ పర్సన్ బంగారు సరోజిని తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న ఈ సమావేశానికి కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు. తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, అభివృద్ధి పనులపై చర్చ ఉంటుందని చెప్పారు.

గిరిజన చట్టాలపై అవగాహనకై సదస్సులు ఎంతగానో దోహదం...

రాష్ట్ర ఎస్టీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ శంకరరావు

విశాఖ సీఐడీ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీల సాధికారతపై

అవగాహన సదస్సు నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం: గిరిజన చట్టాలపై అవగాహన కోసం సదస్సులు ఏర్పాటు ఎంతో దోహదపడతాయని రాష్ట్ర ఎస్టీ కమీషన్ ఛైర్మన్ డా. డివిజి శంకరరావు అన్నారు. షెడ్యూలు తెగ (ఎస్టీ), షెడ్యూల్ జాతులు (ఎస్సీ) సాధికారిత, అత్యాచారాల నియంత్రణ అంశాలపై అవగాహన సదస్సును క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ (సిఐడి) పౌరహక్కుల రక్షణ విభాగం ఆధ్వర్యంలో బుధవారం పార్వతీపురం ఐటిడిఎ గిరిమిత్ర సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఎస్టీ కమీషన్ ఛైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతీఒక్కరు చట్టాలపై అవగాహన పొందాలన్నారు. భారత రాజ్యాంగం అందరికీ సమానస్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వాన్ని కల్పించిందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సమానత్వం అనుభవించాలని ఆయన స్పష్టం చేశారు. కొన్ని సందర్భాల్లో బలహీనులు బాధితులుగా మారతారని, వాటికి వ్యవస్థలు సహకరించి న్యాయం చేయాలన్నారు. బాధితులు ముఖ్యంగా అట్టడుగు వర్గాల రక్షణకు అనేక చట్టాలు అమలులో ఉన్నాయని తెలిపారు. చట్టం అంటే శిక్షించేది కాదని బాధ్యతలను తెలియజేసేది, రక్షణగానిలిచేది అని ఆయన అన్నారు. వాటిపై సమగ్ర అవగాహన అవసరమని, ఇందుకు విద్య ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. విద్యతో వివేకం పెరిగి సామాజిక జ్ఞానం పెంపొందుతుందన్నారు. ప్రతీఒక్కరు విద్యావంతులు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అనేక సదుపాయాలను కల్పిస్తుందని, పథకాలను అమలుచేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సామాజిక అవగాహన, బాధ్యత పెంపొందించుకోవాలన్నారు. బాధితులకు అండగా ఎస్టీ కమీషన్ ఉంటుందని ఆయన తెలిపారు. సీఐడీ రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ ఆదేశాలు మేరకు, రీజనల్ సీఐడీ ఆఫీసర్ వర్మ సూచనలు మేరకు సీఐడీ డి.ఎస్పీ ఎం ఎస్ భూపాల్ ఆధ్వర్యంలో నేడు పార్వతీపురం మన్యం జిల్లాలోని ఐటీడీఏలో ఏర్పాటు చేసిన సెమినార్ కు మంచి స్పందన వచ్చిందన్నారు. ఎస్సీ ఎస్టీలకు చెందిన పిఓఏ చట్టాల గూర్చి, కేసుల రిజిస్ట్రేషన్ గూర్చి, ఇన్వెస్టిగేషన్లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, ఎస్సీ ఎస్టీలకు చెందిన పలు అంశాలపై పూర్తి అవగాహన కల్పించారు.వివిధశాఖల అధికారులుకూడా తమపరిధిలోగల చట్టాలు, నియమాలు, ప్రభుత్వ పథకాలగూర్చి వివరించారు. ఈసందర్భంగా సదస్సులో పాల్గొన్నవారికి క్విజ్ ను నిర్వహించగా , ఇందులో విజేతలుగా ఏ. షర్మిలదేవి, ఎం.రామలక్ష్మి, డి. సంగీత, జి. గౌరీశ్వరిలతోపాటు చక్కని అవగాహన కల్పించిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ లావణ్యలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ (సిఐడి) విశాఖ ప్రాంతీయ కార్యాలయం డెప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.ఎస్.భూపాల్, సిఐడి డిఎస్పీ ఎల్.నాగేశ్వరి, లక్ష్మణరావు, ఇన్స్పెక్టర్ లు జి.గోవిందరావు, బివిజి ప్రసాద్, ఎస్టీ, ఎస్సీ సెల్ డిఎస్పీమరియు పార్వతీపురం డి ఎస్పీ జి. మురళిధర్, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి కె. శ్రీనివాసరావు, ఎస్సీ,ఎస్టీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. వెంకటనాయుడు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జివిరమణ, సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి పి.శశిభూషణరావు, అఖిల భారత ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె. నాగేశ్వర రావు, జిల్లామహిళా సమాఖ్యఅధ్యక్షులు ఆరికశాంతికుమారి, భాస్కర్ డిగ్రీ,ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, పార్వతీపురం జిల్లాలో పనిచేస్తున్న మహిళా పోలీసులు పార్వతీపురం పోలీస్ సిబ్బంది, పలు ఎన్జీవో సంస్థల సభ్యులు ,విశాఖపట్నం సిఐడి సిబ్బంది, ఐటీడిఏ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్ రెడ్డి అరాచక, దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడండి

మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ప్రజలకు పిలుపు

విశాలాంధ్ర- శృంగ వరపుకోట: రాష్ట్రం లో జగన్ రెడ్డి సాగిస్తున్న అరాచక, దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడా లని ప్రజలకు ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఎస్.కోట పట్టణంలోని శ్రీదారగంగమ్మ ఫంక్షన్ హాల్ ఆవరణలో వేపాడ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే లలితకుమారి 15వ రోజు దీక్షలో బుధవారం కూర్చున్నారు. ముందుగా టీడీపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ నల్లబెలూన్లను ప్రదర్శిస్తూ సీఎం డౌన్ డౌన్, సైకో పాలన పోవాలి.. సైకిల్ పాలన రావాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ హయాంలో చంద్రబాబునాయుడు ప్రజాస్వామ్యయుతంగా పరిపాలన సాగిస్తే, జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి అప్రజాస్వామ్య యుతంగా, దుర్మార్గ చర్యలకు పాల్పడుతూ, అరాచక పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. మేము అధికారంలోకి వస్తే మద్యాన్ని నిషేధిస్తామని నాటి ఎన్నికల్లో గొప్పలు చెప్పిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు కల్తీ రెడ్డిగా మారి కల్తీ మద్యాన్ని రాష్ట్రంలో ఏరులా పారేవిధంగా అమ్ముతూ అమాయకప్రజలు, ముఖ్యంగా యువత ప్రాణాలను బలికొంటూ, వారి బతుకులతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయమని అడిగితే అరెస్టులు చేయించడం, శాంతియుతంగా నిరసనలు తెలపకుండా ప్రభుత్వ పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని దొంగలా నియంత పాలన చేస్తున్నాడని అన్నారు. ఇప్పటికైనా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఆలోచించి సైకో జగన్మోహన్ రెడ్డికి ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కోరారు. టిడిపి ఎస్టి సెల్ ఉపాధ్యక్షురాలు %ఌ% వేపాడ మండలం మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మీ, వేపాడ మండలం టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, పాటూరు ఎంపీటీసీ %ఌ% సర్పంచ్ లు జుత్తాడ మంగమ్మ, కొట్యాడ వెంకట లక్ష్మి, వార్డు మెంబెర్ కొట్యాడ సత్యవతి, పాటూరు టీడీపీ గ్రామ తెలుగుమహిళలు చిట్టూరు సాయిలక్ష్మి, రుద్ర ఎర్రయ్యమ్మ, పల్లి రాంభాయ్, సరస్వతి, చిన్నగుడిపాల టీడీపీ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వేచలపు రామకృష్ణ తదితరులు 15వ రోజు దీక్షలో కూర్చున్నారు. కాగా ఈ సామూహిక రిలే నిరాహార దీక్షలకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, వేపాడ మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, టీడీపీ ఎస్.కోట మండల అధ్యక్షుడు జీఎస్ నాయుడు, ఎస్.కోట టౌన్ అధ్యక్షుడు కొనదం మల్లేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమనాజీ, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు పాల్గొని దీక్షలో కూర్చున్న నాయకులకు సంఘీభావం తెలిపారు.

నల్ల బ్యాడ్జీలతో టీడీపీ నిరసన...

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా కురూపం నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష నల్ల రిబ్బన్లతో చేపట్టారు. కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరేషచంద్ర దేవ్, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, కన్వీనర్స్ కలిశెట్టి కొండయ్య, కన్నా, కృష్ణబాబు, వెంకటరావు, రమేష్, మీసాల ప్రశాంత్, సాయి ,తాడంగి రామారావు, బుజ్జి, ఆకుల రమేష్, కర్రీ శ్రీను, వెంకటరావు, బలగ రామక్రిష్ణ, అజిత్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆక్రమణ చెరలో సర్కారు భూమి

అధికార పెద్దల అండదండలతో ధర్జాగా కబ్జా

1.45 ఎకరాల కబ్జా స్థలాన్ని ఇటుకుల బట్టీలకు అద్దెకు..!

విశాలాంధ్ర-జామి: అది మండలంలోని అతిఎక్కువ ధర పలికే విలువైన ప్రభుత్వ భూమి. ఈభూమిపై స్థానికంగా ఉండే కొందరి కన్ను పడింది. అంతే అధికార పార్టీకి చెందిన కొందరి అండదండలతో ప్రభుత్వ భూమిని ఆక్రమించేసారు. గత నాలుగేళ్ళగా తమ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో వరు అభ్యంతరాలు చెప్పినా తమ పెద్దలతో చెప్పించుకుని ధర్జాగా ఆక్రమించిన భూమిని లీజుకు ఇచ్చుకుంటున్నారు. ఇదంతా ఎక్కడో మారుమూల జరిగింది కాదు. మండల కేంద్రానికి సమీపంలో నిత్యం అన్ని శాఖలఅధికారులు రాకపోకలు సాగించే మొకాసా కొత్తవలస రెవెన్యూలోని భీమసింగి వంతెన పక్కన ఉంది ఈస్థలం. వివరాల్లోకి వెళితే... మండలంలోని మొకాసా కొత్తవలస గ్రామ రెవెన్యూ పరిదిలోని సర్వే నెం.85/11లో 0.4సెంట్లు, 85/12లో 1.41 సెంట్లు ప్రభుత్వ పోరంబోకు భూమి ఉంది. ఇది ఇప్పటికీ సర్కారు భూమిగానే నమోదై ఉంది. కానీ ఈభూమి మాత్రం స్థానికంగా అధికార పార్టీకి చెందిన ఓ చోటా నేత ఆధీనంలో ఉండడం విశేషం. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం ఈభూమి విలువ లక్షలలో ఉంటుంది. ఈ సర్కారు భూమిని గతంలో రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసు కోవడానికి ప్రయత్నాలు చేసినా ఓ ఎమ్మెల్యే వత్తిడి తో అధికారులు వెనుకంజ వేసినట్లుగా భోగట్టా.

ఎటువంటి ఆధారాలు లేకపోయినా..

ఈ భూమిని ఆక్రమించిన కబ్జాదారునికి ఎటువంటి ఆధారాలు లేకపో యినా తమ వెనుక అధికార పెద్దలు ఉన్నారనే ధీమాతో వ్యవహ రిస్తున్నారని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికే ఏళ్ళు గడిచినా ఈ భూమిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. గతంలో జగనన్న కాలనీకి స్థలాలు లేవని రెవెన్యూ శాఖ గోస్తనీనది ఒడ్డున స్థలాన్ని కేటాయించింది. ఇటువంటి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనంలోకి తీసుకుంటే భవిష్యత్‌లో సంక్షేమ పథకాలకు ఉపయోగపడతాయనిస్థానికులు అంటున్నారు.

ఆదాయపు పన్ను చెల్లింపులో ఎటువంటి అశ్రద్ధ చూపవద్దు

విశాలాంధ్ర-పార్వతీపురం: ఆదాయపు పన్ను చెల్లింపులో ఎటువంటి అశ్రద్ధ చూపవద్దని ఆదాయ పన్ను శాఖ అధికారి జి. రవిశంకర్ అన్నారు. ఆదాయ పన్ను శాఖ టిడిఎస్ పై అవగాహన సదస్సు జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డ్రాయింగ్ డిస్బర్సింగ్ అధికారులు (డిడిఓ) తమ సిబ్బంది జీత భత్యాలు నుంచి ప్రతీనెల ఆదాయపన్ను మినహాయించాలని సూచించారు. ఆదాయపన్ను చెల్లించడంతో అలసత్వం వహిస్తే అపరాధ రుసుం పడుతుందని స్పష్టం చేసారు. ఆదాయపన్ను చెల్లింపులో అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అశ్రద్ధ వహించవద్దని కోరారు. సమయానుగుణంగా పన్ను రిటర్నులను త్రైమాసికానికి సమర్పించాలని, లేని యెడల సెక్షన్ 234 (ఇ) క్రింద రోజుకు రెండు వందల చొప్పున అపరాధ రుసుం విధించడం జరుగుతుందని వివరించారు. ఫైనాన్స్ ఇయర్ 2022-2023 లో టాక్స్ డిడక్షన్ 48 శాతం మాత్రమే అయిందని తెలిపారు. టిడిఎస్ లో వివిధ దశలు ఉంటాయని ట్రజరీ అధికారులకు తెలియచేసారు. సెక్షన్ 203 ఎఐటి యాక్ట్ 1961 మీద టిఎఎన్ జనరేట్ అవుతుందని చెప్పారు. ప్రతి డిడిఓకు ఆదాయపు పన్ను మీద అవగాహన ఉండాలన్నారు. ఆదాయపు పన్ను చెల్లింపులో పాన్ తదితర వివరాలు ఖచ్చితంగా ఉండాలని స్పష్టం చేశారు. డిడిఓలు ఏ ఉద్యోగికి మినహాయింపు ఇవ్వరాదని పేర్కొన్నారు. రూ.30 వేలకు పైబడిన కొనుగోలు బిల్లులకు ఆదాయపు పన్ను విధిగా చూపించాలని చెప్పారు. నిర్మాణ రంగంలో ఉన్న సంస్థలు కాంట్రాక్టర్లకు చెల్లింపుల్లో విధిగా ఆదాయపు పన్ను చూపించాలని అన్నారు. నిర్దేశిత గడువులోగా ఆదాయపు పన్ను నివేదికలు సమర్పించాలని పేర్కొన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు మాట్లాడుతూ టిడిఎస్ మీద అవగాహన లేకపోవడం వలన భవిష్యత్ లో డిడిఓలు చాలా ఇబ్బందిలు ఎదుర్కొంటారని, కావున స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిడిఓలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎఓ ఆర్. ఉమామహేశ్వర రావు, జిల్లా ఖజానా అధికారి ఎ .మన్మధ రావు, ఆదాయపు పన్ను ఇన్స్పెక్టర్లు పి. ఉమామహేశ్వరరావు, పివి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దంత సంరక్షణ పట్ల జాగ్రలు తీసుకోవాలి

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం శాఖ శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం (బి హెల్తీ బీ హ్యాపీ)లో భాగంగా విద్యార్థుల ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించేటట్లు పార్వతీపురం దంత వైద్యులు డాక్టర్ డి. రవీంద్ర, డాక్టర్ కె.సంగీత, డాక్టర్ పి. మౌనిక దంత సంరక్షణ పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, దంతాల శుభ్రంగా ఉంచుకొనుటకు పాటించవలసిన నియమాలు తెలియజేసి, విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి జగదీష్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చక్కగా చదువుకోగలుగుతారని కాబట్టి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాల డీన్ పి. సుదర్శన్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన శరీరం ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన మనసు ఉంటుందన్నారు. విద్యార్థులు దంతాలను రోజు శు భ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పాఠశాల సి బ్యాచ్ ఇంచార్జ్ రవికుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం చేస్తూ మంచి ఆహారం తీసుకోవాలని తెలియచేశారు. స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ఇన్చార్జ్ అనూష శరీరానికి కావలసినటువంటి పోషకాలతో కూడిన ఆహారం విద్యార్థులు తీసుకోవాలని నిరంతరం యోగా చేయాలని తెలిపారు.

నాలుగు నెలలు గా గణిత ఉపాధ్యాయని లేక అవస్థలు...

విశాలాంధ్ర-కురుపాం: స్థానిక ఎపిమోడల్ స్కూల్‌లో గణితం ఉపాధ్యాయురాలు లేక విద్యార్థులు పాఠ్యాంశాల బోధనకు నోచుకోలేని పరిస్థితి. అక్టోబరులో పార్మటివ్.2 పరీక్షలు నిర్వహణకు సిద్ధంగా ఉండాలని విద్యాశాఖ షెడ్యూల్ విడుదల చేసింది. కానీ మోడల్ స్కూల్ లో ఇప్పటి వరకు ,6,7,8 ,9తరగతి విద్యార్థులు కు గణితం బోధన ప్రారంభం కాలేదు. ఈతరహ నిర్లక్ష్యం కారణం గా విద్యార్థులు తీవ్రంగా నష్ట పోతున్నారు. ఈ విషయం ప్రిన్సిపాల్ సుందరరావు వద్ద ప్రస్తావించగా గణితం ఉపాధ్యాయరాలు మెటర్నిటీ సెలవులో ఉన్నారని త్వరలోనే తిరిగి జాయినింగ్ అవుతారని తెలిపారు. విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యి నాలుగు నెలలు పూర్తి కావస్తున్నా గణితం బోధించిన ఉపాధ్యాయులేకపోవడంతో తల్లి తండ్రులు మండిపడుతున్నారు. జిల్లా విద్యాశాఖాధికారి తక్షణమే స్పందించి గణితం ఉపాధ్యాయున్ని నియమించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-గజపతినగరం: ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఎంపీడీవో కే కిషోర్ కుమార్ గజపతినగరం మండల పరిషత్ కార్యాలయంలో జగన్ అన్నకు చెబుదాం కార్యక్రమం జరిగింది ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి జనార్దన్ రావు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు వేశారు సరే...- బస్ సౌకర్యం ఏది ?

జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే స్పందించాలి

మండల ప్రజల వేడుకోలు

విశాలాంధ్ర-వేపాడ : రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీకి ప్రజలు అనేకసార్లు పట్టం కట్టారు. ప్రభుత్వాలు మారాయి. పాలకులు మారారు. కానీ జిల్లాలోనే వెనుకబడిన మండలంగా గుర్తింపు పొందిన వేపాడ మండల ప్రజల చిరకాల వాంఛను ఏ ప్రభుత్వ పాలకులు తీర్చలేకపోయారు. అయితే 2019లో కొత్తగా అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మండల ప్రజల ఆశలకు రూపం కల్పించింది. మండలప్రజలకు చిరకాల వాంచగా మిగిలిపోయిన సోంపురం -ఆనందపురం రోడ్డు విస్తరణపై స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు దృష్టిసారించి రూ 39కోట్లు మంజూరు చేయించి టెండర్ ప్రక్రియను కూడా పూర్తి చేయించగా జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ రోడ్డు పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేయగా సంబంధిత కాంట్రాక్టర్ కాస్త ఆలస్యం చేసినా పనులు ప్రారంభించారు. ప్రస్తుతం దాదాపుగా 90శాతంపైగా రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసారు. దాంతో మండల ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. కానీ రోడ్డు అయితే వేశారు గాని బస్ సౌకర్యం కల్పించడంలో ఎందుకో తాత్సారం చేస్తున్నారు. గతంలో ఎస్ కోట డిపో నుంచి వేపాడ మీదుగా అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం, దేవరాపల్లి ప్రాంతాలకు ఆర్టీసి బస్సులు నిరంతరం నడిచేవి. అలాగే విశాఖ నుంచి వేపాడ వరకు కూడా అన్ని వేళల్లో బస్సులు నడిచేవి. ఇపుడు ఆ బస్సులేవి నడవకపోవడంతో మండల ప్రజలకు రవాణా సౌకర్యం లేకుండా పోయింది. ప్రస్తుతం విశాఖ వేపాడల మద్యే ఒకటి రెండు బస్సులు నడుస్తుండగా వాటి వేళలు ప్రయాణ సౌకర్యంగా లేవు. రోడ్డు విస్తరణ పనులు దాదాపుగా పూర్తి అయ్యే అవకాశం ఉన్నందున గతంలో తిప్పిన అన్ని సర్వీసులను పునః ప్రారంభించాలని మండల ప్రజలు కోరుతున్నారు. అలాగే వేపాడనుంచి విశాఖకు బానాది మీదుగా కూడా బస్సులు నడపాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డు నిర్మాణానికి చొరవ చూపిన జిల్లామంత్రి బొత్స, స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గట్టిగా కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితోనే ప్రభుత్వ పరిపాలన నడుస్తోంది

ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే నేడు రాష్ట్ర ప్రభుత్వ పాలన కొనసాగుతున్నదని ఎమ్మెల్యే అలజంగి.జోగారావు అన్నారు. శాసనసభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ ప్రభుత్వం ఏదైతే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆలోచన విధానాన్ని పార్టీల స్వరూపంలో విద్యార్థులకు అందజేస్తున్నారో అదేవిధంగా మన ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఆయన ఆలోచన విధానాన్ని పాఠ్యాంశంలో పెట్టాలని మీ ద్వారా కోరుతున్నామన్నారు.గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహాన్ని అతిత్వరలో విజయవాడ నడిబొడ్డులో ఆవిష్కరించడం జరుగుతుందనే మాటతో ఆంధ్రుల కల నెరవేరుతుందన్నారు. రాజ్యాంగము, ప్రజా స్వామ్యం అంటేనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు, అలాంటి పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థను భారతదేశానికి అందించిన మహనీయుడు ఆయన అని చెప్పడానికి నిజంగా గర్వ పడుతున్నామన్నారు.కొలంబియా యూనివర్సిటీలోనూ మరియు లండన్ స్కూల్లో గౌరవించబడిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరీ ముఖ్యంగా ఆయన పుట్టినరోజు దినాన్ని ప్రపంచ నాలెడ్జ్ దినోత్సవం గా ఐక్యరాజ్య సమితి గుర్తించిన వైనాన్ని మనం అంతా ఒక సారి గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనపైన ఉందన్నారు.అంబేద్కర్ గారి స్ఫూర్తితోనే నేడు జగన్ మోహన్ రెడ్డి పరిపాలిస్తున్న తీరు జనం కోసం, రాష్ట్ర ప్రజానీకం కోసం, అలానే గ్రామాల్లో, పట్టణంలో ఉండే పేద, బడుగు, బలహీన వర్గాలు ఎస్సీ, ఎస్టీ, అనగారిన కులాలు ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేయడం జరుగుతుందనే విశయం ఈ సభా ముఖంగా చెప్పడానికి నిజంగా గర్విస్తున్నానని ఎమ్మెల్యే అసెంబ్లీలో తెలిపారు.

అన్నదానం మన సంప్రదాయంలో ప్రధానమైన భాగం

యూత్ వింగ్ జోనల్ ఇంఛార్జ్ అవనాపు విక్రమ్

విశాలాంధ్ర- విజయ నగరం: అన్నం పరబ్రహ్మ స్వరూపం.. అన్న ప్రసాదం వితరణ గొప్ప కార్యమని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారా మరాజు జిల్లాల వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇంఛార్జ్ అవనాపు విక్రమ్ అన్నారు. విజయనగరం పట్టణంలోని 35వ డివిజన్ గణేష్ నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని బుధవారం విక్రమ్ సందర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన అన్నప్రసాదాన్ని భక్తులకు స్వయంగా అందించారు. అన్ని దానాల్లోకి అన్నదానం మిన్న అని, మన పండగలు, పర్వదినాలల్లో అన్నదానం చేయడం ద్వారా ఆకలిగొన్నవారికి అండగా నిలవడం అనే గొప్ప సంప్రదాయం దాగి ఉందని ఈ సందర్భంగా విక్రమ్ తెలిపారు. ఉత్సవ నిర్వాహకులు మండపాన్ని సందర్శించేందుకు వచ్చిన అవనాపు విక్రమ్‌కి సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో గణేష్ నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు,పెద్దలు,యువత పాల్గొన్నారు.

29న వైయస్ఆర్ వాహన మిత్ర ఆర్థిక సహాయం

జిల్లా రవాణా అధికారి మల్లిఖార్జునరెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : వైయస్ఆర్ వాహన మిత్ర ఆర్థిక సహాయ కార్యక్రమం ఈ నెల 29వ తేదిన జరుగుతుందని జిల్లా రవాణా అధికారి సి. మల్లిఖార్జునరెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వాహన మిత్ర పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడలో ప్రారభిస్తున్నారని తెలిపారు. వాహన మిత్ర పథకం క్రింద 2023-2024వ సంవత్సరానికి సంబందించి పది వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. బీమా, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ మరమ్మతులు, ఇతర అవసరాలకు సంబంధించిన ఖర్చుల కోసం స్వయ-యాజమాన్యమైన ఆటో, టాక్సీ, మ్యాక్సీ క్యాబ్, యండియులకు ఈ పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు. వర్చ్యువల్ విధానంలో నిర్వహిస్తున్న వాహన మిత్ర కార్యక్రమానికి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి స్థానికంగా హాజరు కావడం జరుగుతుందని చెప్పారు.

2004 సెప్టెంబర్ తరువాత ఉద్యోగంలో చేరిన ఉద్యోగులకు చీకటి రోజు

పిఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సూర్యనారాయణ

విశాలాంధ్ర-బెలగాం : ఎంత వద్దన్నా మొండిగా ముందుకు పోయి ఆర్డినేన్స్ చేసి శాసనసభలో జిపిఎస్ ను బలవంతంగా అమలుచేయడం సిపిఎస్ ఉద్యోగులకు చీకటి రోజుగా పిఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అమరపు సూర్యనారాయణ అభివర్ణించారు. మాట తప్పను మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి ఈ దేశంలోనే లేరని సూర్యనారాయణ అన్నారు. అవగాహన లేకుండా హామీ ఇచ్చారని ప్రభుత్వ సలహాదారుడు సజ్జల ఎప్పుడో సెలవిచ్చారని గతంలో ఆదరించిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు రానున్న రోజుల్లో వ్యతిరేకమవ్వడం ఖాయం అని సూర్యనారాయణ తెలిపారు.

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు అధికారులతో పాటు పాలకవర్గం కూడా కృషి చేస్తుందని మెటీరియల్ కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మెటీరియల్ కమిటీ సమావేశం జరిగింది. ప్రజారోగ్య విభాగానికి సంబంధించి 32 లక్షల రూపాయలతో కొనుగోలు చేయనున్న వివిధ రకాల పరికరాల పరిశీలనా కార్యక్రమం జరిగింది. నాణ్యతతో పాటు వాటి ధరలను పరిశీలించారు. ముఖ్యంగా చెత్త తరలించే వాహనాలకు అవసరమైన డబ్బాలు, చీపుర్లు, గడ్డపారలు, పారిశుద్ధ్య పనివారులకు అవసరమైన దుస్తులు తదితర పరికరాల నమూనాలను కమిటీ పరిశీలించింది. మంచి నాణ్యతతో కూడిన పరికరాలను ఎంపిక చేసి వాటికి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మెటీరియల్ కమిటీ సభ్యులు గుజ్జల నారాయణరావు మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం, ప్రజలకు మెరుగైన సదుపాయాల కల్పన కోసం వివిధ విభాగాల కమిటీలను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో ఏర్పాటయ్యాయని అన్నారు. నగరపాలక సంస్థ ద్వారా కొనుగోలు చేస్తున్న పరికరాలు తదితర విషయాలలో వాటి నాణ్యత, ధరవరలను పరిశీలించేందుకు మెటీరియల్ కమిటీ ఏర్పాటు అయిందన్నారు. ఈ మేరకు

ప్రజారోగ్య విభాగం నుండి కొనుగోలు చేయతలపెట్టిన పరికరాల విషయమై నిశితంగా పరిశీలించామన్నారు. తెచ్చిన నమూనాలను పరిశీలించి వాటి నాణ్యత, ధరల అంశాలను క్షుణ్ణంగా తెలుసుకున్న తదుపరి ఆమోదించినట్లు చెప్పారు. దీనివల్ల పన్నుల రూపంలో ప్రజలు కడుతున్న సొమ్ములకు న్యాయం చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ నాయకులు రంగరాజు మాట్లాడుతూ కొనుగోలు చేస్తున్న పరికరాలు, పనిముట్ల నాన్యతను పరిశీలించడం హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నడిపిల్లి ఆదినారాయణ, చందక శ్రీనివాసరావు,కామేష్, రమేష్ రాజు, బాలకృష్ణ పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాంకు 115 వినతలు స్వీకరణ

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో ప్రజల నుండి 115 వెనకలు సేకరించారు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు వినతి పత్రాలు స్వీకరించారు జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆర్డిఓ శేష శైలజ రాజకుమార్ డిపిఓ నిర్మలాదేవి జిల్లా ఉన్నతాధికారులు మరియు ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ తాసిల్దార్ మరడాన అరుణకుమారి వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

వినాయక మండపాల సందర్శన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నగరంలోని వివిధ డివిజన్ల పరిధిలో పలు ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, వైసీపీ యువజన విభాగం నాయకులు జి.ఈశ్వర్ కౌశిక్ సందర్శించారు. స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి సూచనలతో ఉత్సవ కమిటీలకు అన్నదానం, ఇతర కార్యక్రమాల నిమిత్తం చందాగా నగదు సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, వైసీపీ యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

కాలిన గాయాలతో వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర - బెలగాం : కాలిన గాయాలతో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బలిజిపేట మండలం గౌరీపురం గ్రామానికి చెందిన జద్దు సూరమ్మకు (80) నలుగురు పిల్లలు ఉన్నారు. చిన్న కొడుకు సత్యన్నారాయణ సంరక్షణలో ఉంటుంది. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఇంటి గడపలో చుట్ట కాల్చడానికి అగ్గిపుల్ల వెలిగించి చుట్ట ముట్టించేటపుడు ప్రమాదవశాత్తు అగ్గిపుల్ల ఒడిలో పడి చీరకి నిప్పు అంటుకొని చీర కాలడంతో ఒంటికి తీవ్ర కాలిన గాయాలయ్యాయి. వెంటనే కేకలు వేయడంతో కోడలు పద్మ వచ్చి అగ్గిని ఆర్పి భర్త సత్యనారాయణకు తెలియపరచగా వెంటనే అతను 108 ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఔట్ పోస్ట్ పోలీసులు వివరాలను నమోదు చేసినట్లు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - తెర్లాం : పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ రామక్రిష్ణ ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష, చెత్త శుద్ధి కేంద్రాల నిర్వహణ, శానిటేషన్, గడప గడపకి మన ప్రభుత్వం, సచివాలయాల నిర్వహణ, ఈ -సర్వీసులు, సిటిజెన్ అవుట్ రీచ్ సర్వేలి తదితర అంశముల పై సమీక్షను నిర్వహించడం జరిగింది. మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం కావాలని, ఏర్పాట్లలో ఎటువంటి అలసత్వం వహించకుండా సిబ్బందికి దిశానిర్దేశం చేయాలని, సచివాలయాల నిర్వహణ సక్రమంగా వుండాలని, ఈ -సర్వీసుల నగదు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి చెల్లించాలని, ఆరోగ్య సురక్ష కార్యక్రమం నుండి ఎవరికీ బయోమెట్రిక్ హాజరు నుండి ఎవరికీ వెసులుబాటు లేదని, ఏ ఉద్యోగి అయినా బయోమెట్రిక్ వేసి విధులకు కావాల్సిందే అని, సిటిజెన్ అవుట్ రీచ్ సర్వేలో క్లస్టర్ కి వేసిన సిబ్బంది పర్యవేక్షణలో చేయాలని, పారిశుధ్య సమస్య తలెత్తకుండా చూడాలని, గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం యొక్క పనులు త్వరగా పూర్తయ్యేట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పైన పేర్కొన్న విషయములు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

సెంచూరియన్ లో ప్రవేశాలకు గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - నెల్లిమర్ల : వచ్చే విద్యా సంవత్సరములో ప్రవేశాలకు సంబంధించి సెంచూ రియన్ విశ్వ విద్యాలయంలో గోడ పత్రికను వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుధవారం తన ఛాంబర్ లో వైస్ ఛాన్సెలర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్, పారా మెడికల్ కోర్సులలో ప్రవేశాలు పెంపొందించెందు కు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, అడ్మిషన్స్ ఎజిఎం చిరంజీవి, రీజినల్ మేనేజర్ వివిఎస్ ప్రతాప్ పాల్గొన్నారు.

108 సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహణ

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఆవరణలో 108 సిబ్బందికి గత రెండు రోజులుగా శిక్షణ తరగతులు నిర్వహించటం జరిగింది. ఎఈఎంఎస్ 108 సంస్థలో పనిచేస్తున్న 108 ఈఎంటి సిబ్బందికి నూతన పోకడలకు అనుగుణంగా జిల్లా ఎఈఎంఎస్ మేనేజర్ ఎస్. మన్మధనాయుడు సమక్షంలో పార్వతీపురం డివిజన్ ఓఈ ఎస్. గిరిబాబు పర్యవేక్షణలో ఓజెటి అలుబిల్లి శ్రీనివాసరావు ట్రామా ప్రదర్శన (రోడ్డు ప్రమాదాలు, అధిక సంఖ్యలో ప్రాణ నష్టాలు, నివారించడం కాలిన గాయాలలో ప్రమాద స్థాయి తగ్గించడం మొదలగునవి) ఎమర్జెన్సీస్ లో ఎలా రక్షణ కల్పించాలనే అంశాలు గురించి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ తరగతులకు డివిజన్ నుండి 42 మంది ఈఎంటి లు హాజరయ్యారు.

డ్వాక్రా మహిళలు నిరసన ర్యాలీ

విశాలాంధ్ర - రాజాం : రాజాం మున్సిపాలిటీ పరిధిలోని పొనుగుటివలస లో మెప్మా ఆధ్వర్యంలోని డ్వాక్రా గ్రూపుల్లో అవకతవకలు జరిగాయంటూ వాటిపై దర్యాప్తు జరిపించి తామందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది మహిళలు బుధవారం ఉదయం సచివాలయం ముందు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. సుమారు 250 మంది మహిళలు ధర్నాలో పాల్గొన్నారు.దాదాపుగా రెండున్నర గంటల పాటు వారు ధర్నా చేస్తూ, ఆర్పీలు, సిఎఫ్, బ్యాంకు ఫీల్డ్ అధికారికి వ్యతిరేకంగా నినాదాలిచ్చారు. వీరు ముగ్గురు కుమ్మక్కై తమకు నష్టపరిచారని, వారు ఆరోపించారు.తాము తీసుకోని రుణం కు తామెలా చెల్లిస్తామంటూ వారు ప్రశ్నించారు. అనంతరం అక్కడ నుంచి రాజాంలోని స్టేట్ బ్యాంకు వరకు వారంతా ర్యాలీగా వచ్చారు. ముట్టడికి యత్నించారు. వారంతాబ్యాంకు ఎదుటే బైఠాయించి, ధర్నా చేపట్టారు. ప్రతీ గ్రూపునకు తమ ఖాతాల వివరాలు తెలిపేస్టేట్మెంట్ లు ఇవ్వాలంటూ వారు నినాదాలిచ్చారు. సంతకవిటి ఎస్ఐ జోక్యంతో బ్యాంకు అధికారులు స్టేట్మెంట్ లు ఇచ్చేందుకు మేనేజర్ అంగీకారం తెలిపారు . స్టేట్మెంట్ లు కావాల్సిన గ్రూపుల వారు రిక్వెజషన్ లెటర్ ఇస్తే, వెంటనే ఇస్తామని బ్యాంకు మేనేజర్వివిఆర్ మూర్తి తెలిపారు. ప్రతి గ్రూపుసభ్యులకు స్టేట్మెంట్లు ఇస్తామని చెప్పిన మేనేజర్వాటిని పరిశీలించుకొని, అక్రమాలు, అవకతవకలుజిరిగినట్టు గుర్తిస్తే, నిర్దిష్టంగా పేర్కొంటూలిఖితపూర్వకంగా తనకు ఫిర్యాదు ఇవ్వాలన్నారు. వాటిని హెడ్ఆఫీస్ కు పంపించి, వారి ఆదేశాల మేరకు దర్యాప్తు జరిపిస్తామని మహిళలు భరోసా ఇచ్చారు. ముందు దర్యాప్తు జరగాల్సి ఉంటుంది.ఆ తరువాత తప్పదాలు జరిగాయని తేలితే చర్యలు ఉంటాయి. దీనిని మహిళలు అర్ధం చేసుకొని,తమకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు ఇవ్వాలని బ్యాంక్ మేనేజర్ కోరారు.

జగనన్న లేఔట్ లో పెండింగ్ బిల్లు చెల్లించాలి : గుత్తేదారులు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో ఉపాధి హామీ పథకం లో 2019లో చేసిన జగనన్న లేఔట్ లో సిల్ట్ లెవెలింగ్ వర్కు కు సంబంధించిన పెండింగ్ బిల్లును తక్షణం చెల్లించాలని గుత్తేదారుడు శ్రీనివాసరావు కొరారు. ఈమేరకు స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ 2019లో జగనన్న లే అవుట్ సిల్ట్ లెవెలింగ్ వర్కు కు సంబంధించిన మండలంలో పలువురు గుత్తేదారులు 51 లేఔట్లలలో పనులు చేయడం జరిగిందని అప్పట్లో 75 శాతం వరకు పేమెంట్లు జరిగాయని మిగిలిన 25 శాతం ఇప్పటివరకు చెల్లింపులు జరగలేదని దీనికి సంబంధించి క్యూసి. సోషల్ ఆడిట్కి సంబంధించిన అనుమతులు రావడంతో పాటు ఎఫ్టీఓలు కూడా జనరేట్ అయిన కూడా ఇప్పటివరకు చెల్లింపులు జరగలేదని దీని గురించి ఉపాధి అధికారులను. హౌసింగ్ అధికారులకు సంప్రదించిన ఎవరు సమాధానం ఇవ్వడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్ బిల్లు చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు గుత్తేదారులు పాల్గొన్నారు.

భోగాపురంలో 'బాబుతో నేను'

విశాలాంధ్ర - భోగాపురం : టిడిపి మండల అధ్యక్షుడు కర్రోతు సత్య నారాయణ ఆధ్వర్యంలో 'బాబు తో నేను' కార్యక్రమం నిర్వహణ గురించి టిడిపి కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ 'బాబుతో నేను' కార్యక్రమం ద్వారా కార్యకర్తలు ఇంటి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి ప్రభుత్వం చేసే అరాచకాలు గురించి తెలియపరుస్తారని అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ అన్యాయమని ప్రజలకి వివరిస్తా మన్నారు. కార్యకర్తలు ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్ర స్థాయిలో ఉన్న ప్రజలలోకి బలంగా తీసుకువెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జ్ లు దాసరి అప్పలస్వామి, పిడుగు తోటరావు, తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి కర్రోతు రాజు, బొడ్డాహరిబాబు యూనిట్ బూత్ ఇంఛార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

పెట్రోల్ బంక్ ఉద్యోగాల దరఖాస్తుకు 3 వరకు గడువు పెంపు

విశాలాంధ్ర - పార్వతీపురం : కురుపాంలో ఐటిడిఏ ప్రారంభించిన పెట్రోల్ బంక్ లో ఉద్యోగాలకు దరఖాస్తుకు గడువు అక్టోబరు 3వ తేదీ వరకు పెంచడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ తెలిపారు. పెట్రోల్ బంక్ లో పనిచేయుటకు అవసరమైన సిబ్బందిని గౌరవ వేతనం ప్రాతిపదికన నియామకం చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గిరిజన నిరుద్యోగ యువత నుండి దరఖాస్తులను కోరడం జరిగిందని, ఇంకనూ దరఖాస్తు చేయని గిరిజన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించుటకు అక్టోబర్ 3వ తేదీ వరకు అవకాశం కల్పించామని తెలిపారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులకు మౌఖిక పరీక్షను అక్టోబర్ 6వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని వెల్లడించారు. మౌఖిక పరీక్షకు సంబంధిత ధృవపత్రాలతో పార్వతీపురం ఐటిడిఏ కార్యాలయంలో హాజరు కావాలని తెలిపారు.

వాహన మిత్ర పథకం అమలు చేయాలి

విశాలాంధ్ర - గజపతి నగరం : ఆటో కార్మికులకు అమలు చేస్తున్న వాహన మిత్ర పథకాన్ని రిక్షా కార్మి కులకు తోపుడు బండి రిక్షా కార్మికులకు అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు సిహెచ్ సూర్య నారాయణ సింహాచలం పైడన్న సన్యాసిరావు తదితరులు బుధవారం గజపతి ఎంపీడీవో ఆఫీసులో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ కు అందచేసిన వినతి పత్రంలో కోరారు అలాగే రిక్షాలు ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు.

పండ్ల తోటల పెంపకానికి రైతులను గుర్తించాలి

విశాలాంధ్ర - రేగిడి : పండ్ల తోటల పెంపకానికి రైతులను గుర్తించి పనులు ప్రారంభించాలని ఏపిడి మీసాల శ్రీనివాసరావు అన్నారు.రేగిడి ఉపాధి ఆఫీసులో ఉపాధి సిబ్బంది, ఫీల్డ్అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. పండ్ల తోటల పెంపకం ఎక్కువ మందిని చేర్చాలన్నారు. 39 గ్రామ పంచాయతీల్లో గృహాలు నిర్మించిన వేతనదారులకు 90 రోజులు హౌసింగ్ పేమెంట్ చేయాలని సూచించారు. ఏపీవో సంకాబత్తుల హరినాథ్, ఈసీ రామినాయుడు, టెక్నికల్ అసిస్టెంట్లు ఉన్నారు.

ఆర్.బి.కెను సందర్శించిన ట్రైనీ కలెక్టర్

విశాలాంధ్ర - గజపతినగరం : మండలంలోని తుమ్మకపల్లి గ్రామంలో గల రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం ట్రైన్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ సందర్శించారు వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న పథకాల కోసం వైయస్సార్ రైతు భరోసా విత్తనం నుంచి విక్రయం వరకు వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న పథకాల కోసం వైయస్సార్ రైతు భరోసా విత్తనం నుంచి వ్యవసాయ శాఖ ద్వారా చేస్తున్న పనితీరును తెలుసుకున్నారు గజపతినగరం సబ్ డివిజన్ ఏడిఏ కే మహారాజన్ వ్యవసాయ అధికారి సిహెచ్ ధనలక్ష్మి గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రమీల పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రహదారుల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిందేనని కమిషనర్ ఆర్ శ్రీ రాములనాయుడు పేర్కొన్నారు. అంబేద్కర్ జంక్షన్ నుంచి గంటస్థంబం వరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న బీటీ రోడ్డును బుధవారం ఆయన పరిశీలించారు. బీటీ రోడ్డు నిర్మాణ పరిస్థితిని గమనించారు. మురుగునీరు, వర్షపు నీటికి అడ్డంకి లేకుండా కాలువలను పూర్తి ప్రమాణాలతో నిర్మించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జంక్షన్ నుండి గంటస్థంబం వరకు బిటి రోడ్డు నిర్మితమవుతుందని అన్నారు. కోటి రెండు లక్షల రూపాయలతో రహదారి నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. జన సమ్మర్థం ఎక్కువగా ఉన్న ప్రాంతం కావడంతో పూర్తి ప్రమాణాలు పాటించాలని నిర్మాణదారులకు ఆదేశించామన్నారు. ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా రహదారి నిర్మాణం పూర్తి చేయాలని, కుళాయి పైపులు కోసం ఇతరత్రా మరమ్మత్తుల కోసం రహదారులను పాడు చేయకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులకు చెప్పామన్నారు. అందరి సహకారంతో నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి,ఈఈ శ్రీనివాసరావు, డీఈలు పాల్గొన్నారు.

41వ డివిజన్‌లో 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలో 41వ డివిజన్ పరకాల మసీదు నుండి జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి కోలగట్ల తమ్మన్న శెట్టి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అమలు తీరును తెలుసుకున్నారు. స్థానిక సమస్యల పైన ఆరా తీశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ సుంకర నారాయణస్వామి, కోఆప్షన్ సభ్యులు రహీం మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ పాలన పట్ల, అందుతున్న పథకాలు పట్ల ప్రజాస్పందన అనూహ్యంగా లభిస్తుందన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో పథకాలు అందడంతో ప్రజల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. నవరత్నాలు అమలులో దేశంలోనే ఆదర్శంగా ప్రభుత్వ పాలన నిలుస్తుందన్నారు. దళారులు లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాలకే ప్రభుత్వ పథకాలు జమ కావడంతో ప్రజలలో సంతోషం వ్యక్తం అవుతుందన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రత్యేక శ్రద్ధతో నగరంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేసినట్లు అయిందన్నారు. మాటతప్పని మడమతిప్పని నేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన వారందరికీ పథకాలను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మరోసారి ప్రజలు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామికి ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జ్ దూబే తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ఆర్యవైశ్యసంఘం మహిళా కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర - సాలూరు రూరల్ : పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళా కమిటీ నూతన కార్యవర్గ నియామకం జరిగింది.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండవిల్లి సాంబశివరావు బుధవారం సాయంత్రం విలేఖరులతో మాట్లాడారు. పట్టణ ఆర్యవైశ్య సంఘానికి అనుబంధంగా యువజన సంఘం,మహిళాసంఘం ఉంటాయన్నారు. పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం నూతన అధ్యక్షురాలుగా మాదేటి శ్రీదేవి, ఉపాధ్యక్షులుగా సుతాపల్లి మహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా మండా.పూజ,సహ కార్యదర్శిగా మాదేటి కళ్యాణి, కోశాధికారిగా పేకేటి దీప లు నియామక మయ్యారన్నారు. అధే విధంగా వీరితో పాటు కార్య వర్గ సభ్యులుగా 23 మంది నియామకం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి, కోశాధికారులు రాపాక నాగసాయి, బలబద్రిని. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బహుళ పంటల ద్వారా జీవవైవిద్యం పరిరక్షణ

విశాలాంధ్ర - పాచిపెంట : అంతర పంటలు మరియు కంచి పంటల ద్వారా అదనపు ఆదాయాన్ని పొందడమే కాకుండా పంటకు రక్షణ కవచంగా ఉపయోగ పడతాయని బహుళ పంటలు ద్వారా జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవచ్చని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు విశ్వనాధపురం పాంచాలి రాయి గుడ్డి వలస గ్రామాలలో అమలవుతున్న అంతర పంటలు మరియు ప్రకృతి సేద్య పద్ధతులను పరిశీలించారు వ్యవసాయ శాఖ ద్వారా పూర్తి ఉచితంగా అందించిన కంది విత్తనాలు మరియు ఏపీ సీఎన్ఎఫ్ వారు ఉచితంగా అందించిన కూరగాయల విత్తనాలను ను పత్తిలో అంతర పంటలు గాను కంచె పంటలు గాను వరి పొలంలో గట్లపై వేసుకోవడం ద్వారా మిత్ర పురుగులను ఆకర్షించి శత్రువులను అరికట్టడమే కాకుండా అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని తెలిపారు అనంతరం విశ్వనాధపురం లో తేర్లంగి ధనుంజయ అనే రైతు ప్రయోగాత్మకంగా జంటసాలు పద్ధతిలో సాగు చేస్తున్న వరి పంటను పరిశీలించారు అనంతరం పత్తి మరియు వరి పంటలో దోమపోటు నివారణకు ఉపయోగపడే జిగురుఅట్టలను ప్రకృతి సేద్య బృందం ద్వారా ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సిఆర్పి తిరుపతి నాయుడు ఐసిఆర్పి విజయ్ ఏఈఓ హైమా విఏఏ మోహన్ మరియు రైతులు పాల్గొన్నారు

నేత్ర వైద్య శిబిరాలు పక్కగా నిర్వహించాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగన్నాథరావు

విశాలాంధ్ర - పార్వతీపురం : రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 30నుండి జరగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు లో నిర్వహించు నేత్ర పరీక్షలు పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగన్నాథరావు మరియు జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సుకుమార్ బాబు ఆధ్వర్యంలో జిల్లాలో పనిచేస్తున్న నేత్ర వైద్య అధికారులు, నేత్ర వైద్య సహాయకులు కి ఏలాంటి ఏర్పాటులు చేసుకోవాలి, పేషెంట్ కి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, పాఠశాలల్లో కంటి తనిఖీలు చేసిన వారికి దృష్టి దోషం వున్న విద్యార్థులకు, కంటి వెలుగు కార్యక్రమంలో నేత్ర పరీక్షలు చేసిన అవ్వ తాతలకు కళ్ల జోళ్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి నేత్ర వైద్య శిబిరంలో పరీక్షలు చేసిన వారి వివరాలు సురక్ష పోర్టల్లో ఎలా పొందు పరచాలో వివరించారు. ఈ సమావేశంలో జిల్లా లో పనిచేస్తున్న నేత్ర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - బెలగాం : విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ లక్ష్యంతో పాలకులు చేపడుతున్న అనేక రకాల మార్పుల వలన విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా మారుతుందని, ఈ తరుణంలో రాష్ట్ర, జిల్లా విద్యారంగ సమస్యలపై, విద్యా అభివృద్ధికై విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర పార్వతీపురం మన్యం జిల్లా ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో 15 మండలాలు 400 కిలోమీటర్లు అక్టోబర్ 2వ తేదీన పాచిపెంట మండల కేంద్రంలో ప్రారంభించి, అక్టోబర్ 11వ తేదీన పార్వతీపురంలో ముగిస్తుందని తెలిపారు. బుధవారం పార్వతీపురం స్థానిక సుందరయ్య భవనంలో యాత్రకు సంబందించిన లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.పండు, పి. రాజశేఖర్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టలకు బకాయిలుగా నిలిచిన మెస్ (డైట్) బిల్లులు వెంటనే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ బిల్లులు పెంచాలని, ఉపాధ్యాయులపై యాప్ ల భారం తొలగించాలని తదితర డిమాండ్లను జోడిస్తూ ఈ యాత్ర చేపడుతున్నామని ఈ యాత్రలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధావులు, అభ్యుదయ వాదులు పాల్గొని జయప్రదం చేయాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కె. రాజు, కె.గంగారాం, ఉపాధ్యక్షులు కె.భాస్కర్ మరియు చందు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి

విశాలాంధ్ర - వేపాడ : ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపర్చేందుకు వీలుగా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను పకడ్బందిగా చేపట్టాలని మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, సింగరాయి గ్రామ సర్పంచ్ నిరుజోగి వెంకటరావు సూచించారు. మండలంలోని సింగరాయి గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి రోగులను గుర్తించి వారి కోసం ప్రత్యేక వైద్యనిపుణులతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని ప్రజలంతా సర్వేకు సహకరించాలని కోరారు. వచ్చే నేల 17న గ్రామంలో ప్రత్యేక వైద్యశిభిరం ఏర్పాటు చేయనున్నందున ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. ఈ సర్వేలో వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో అక్రమ కట్టడాలు

విశాలాంధ్ర - పాచిపెంట : మండల కేంద్రమైన పాచిపెంటలో జగనన్న కాలనీ వద్ద అక్రమ కట్టడాల పర్వం కొనసాగుతుంది. కొంతమంది ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ కట్టడాల భవనం కొనసాగిస్తున్నారు . ఇటీవల ఇక్కడ అక్రమ భవన నిర్మాణం చేపడుతున్నారని స్థానిక పత్రిక విలేకరులు మండల తాసిల్దార్ రాజశేఖర్ కు ఫిర్యాదు చేసారు వారి ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలములో అక్రమ నిర్మాణం చేపడుతున్న భవనం వద్ద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు అయితే వారి ఆదేశాలను బేకాతరు చేస్తూ అక్రమంగా నిర్మిస్తున్న భవన పునాదిలో నిర్మాణం చేపడుతున్న నిర్వాహకులు ఇసుక ఫిల్లింగ్ చేయడం గమనార్హం అక్రమ కట్టడాలు నిలుపుదల చేయకపోతే కడుతున్న వారిపై క్రిమినల్ కేసు పెట్టడం జరుగుతుందని తాసిల్దార్ రాజశేఖర్ హెచ్చరిస్తున్నారు.

చంద్రబాబుకు మద్దతుగా దద్దరిల్లిన నారీగళం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : న్యాయాన్ని చెరసాలలో బంధించి అన్యాయం రాజ్యమేలుతుంటే న్యాయం కోసం ప్రతీ మహిళ మరో సత్యభామగా మారి బయటకు రావాలని గణపతినీడి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ రోజు ఏర్పాటు చేసిన న్యాయంకోసం నారీగళం కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి, సంక్షేమానికి కృషిచేసిన చంద్రబాబుకు మద్దతుగా మహిళలు ఎలుగెత్తి జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించాలని అన్నారు. మాజీ మునిసిపల్ ఛైర్పర్సన్ ప్రసాదుల కనకమహాలక్ష్మీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే నీతి, నిజాయితీ లకు ప్రతీక అని మహిళలకు అన్ని రంగాల్లోనూ స్థానం కల్పించిన ఘనత టీడీపీదేనని అన్నారు. ఐటిడిపి విజయనగరం పార్లమెంటరీ విభాగం అధ్యక్షురాలు విమలారాణి, 49వ డివిజన్ కార్పొరేటర్ కర్రోతు రాధామణి, రాష్ట్ర మహిళా కమిటీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రెడ్డిపల్లి ఉషారాణిలు మాట్లాడుతూ పొదుపు సంఘాల ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుదేనని, చంద్రబాబును విడుదల చేసినంతవరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తెలుగు మహిళా విభాగం రాష్ట్ర మహిళా కార్యదర్శి పత్తిగిల్లి సూర్యకుమారి, జనసేన ఉత్తరాంధ్ర మహిళా కో ఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీరాజ్యం, నెల్లిమర్ల నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు చిల్లపద్మ, విజయనగరం తెలుగుదేశం పార్టీ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు కొర్నాన రాజ్యలక్ష్మి, రాష్ట్ర క్రిష్టియన్ సెల్ కార్యదర్శి సుహాసిని మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళా విభాగం చీపురుపల్లి అధ్యక్షురాలు ఆరతి సాహు, టిడిపి మాజీ కౌన్సిలర్ కిలాన పార్వతి, ఇందుకూరు లక్ష్మీ, జనసేన నాయకురాలు మాతా గాయత్రి తదితరులు పాల్గొన్నారు.